

బత్తుల వి దుర్గాప్రసాదరావు

ఇంటర్ కంలో మాట్లాడుతున్నాడు జి యం - తన పి ఏ తో ...

"లాభంలేదు, చెప్పింది చెయ్యండి ... తర్వాత విచారించిన లాభం వుండదు."

"సార్ !"

"నో..." ఇంటర్‌కం కట్ చేసేశాడు జి. యం.

నుదుట పట్టిన చెమట తుడుచుకున్నాడు పి ఏ కుర్చీ వెనక్కువాలిపోయాడు 'ఎలా చెప్పాలి?....ఎలావొప్పించాలి? ... ఎందుకిలా జరిగింది ?' — గతరాత్రి నించి ఇవే ప్రశ్నలు అతన్ని వుక్కిరిబిక్కిరి చేసేస్తున్నాయి. వింతగానో కలవరపరుస్తున్నాయి.

గతరాత్రి పి ఏ. తో ...

"చూడండి ! రేపు ఉదయం నే వొచ్చే సరికి రాజారావ్ పార్టీ, కాంట్రాక్టును స్థిర పరిచినట్టు లెటర్ తయారుచేసి, నా సంతకం కోసం పంపించండి " చెప్పాడు జి యం.

"సార్ ! చిన్నవిషయం, ఆ కాంట్రాక్టును లక్ష్మణ్ పార్టీకి ఇవ్వడానికి వొప్పుకున్నాను. అందునిమిత్తం వాళ్ళనించి పెద్ద మొత్తంలో .... "

"నో, నేను చెప్పినట్టు చెయ్యండి." అడ్డుపడ్డాడు జి యం.

"సార్ !"

"నో మోర్ .." అంటూ కుర్చీలోంచి లేచి, తన రూంలోంచి బయటికి వచ్చేశాడు జి యం.

పి ఏ. కు వింతగా తోచింది జి యం. ప్రవర్తన 'ఎప్పుడూ ఇలా జరగలేదు ! .... ఏమిటీ వింత ?..'

మొదట్లో డైరెక్టుగా లంచం తీసుకోడానికి జి యం భయపడ్డాడు అందుకే పి ఏ సహాయం కోరేడు కాని అతనిపై సడన్‌గా అత్యాశ, అహం . ఇంకా ఏవేవో దాడి చేశాయి అతన్ని లోబర్చుకున్నాయి దాంతో డైరెక్టుగా రంగంలోకి దిగాడు దీని మూలంగా మొదటిసారిగా పి ఏ ఇరకాటంలో పడ్డాడు

ఆఫీసుకు రాగానే ఇంటర్‌కంతో పి ఏ ను కలిశాడు జి యం.

"చూడండీ ! నేను రాత్రి చెప్పింది చేశారా ? ఆ కాంట్రాక్టు పేపర్సును త్వరగా పంపించండి "

"సార్ ! దయచేసి నేను చెప్పింది కాస్త వినండి, ఈ సారికి ఈ విషయాన్ని నాకు వీలుగా చెయ్యండి ముందు ముందు..."

"నో...."

"సార్...."

"నో మోర్ చెప్పించెయ్యండి..."

"సార్ ! వాళ్ళిచ్చిందాంట్లో నా వాటా ఖర్చు అయిపోయింది.. అందుకని "

"నో . నో ... వీలులేదు మీరే ఏదో తంటాలుపడండి."

"సార్ .."

* * *

లంచ్ అవర్‌కు అయిదునిమిషాలు వుండగా జి యం ఇంటర్ కంలో పిలిచాడు పి. ఏ ను

పి ఏ వచ్చాడు.

"చూడండీ ! మీరు నా మాట వినేటట్టు లేదు .. పైగా మీ వాటా మీరు ఖర్చుచేసేశామంటున్నారు ఆ మొత్తం మీరు తక్షణమే కలిపి వాళ్ళకిచ్చేయండి లేదా, కలపలేమంటారా ? ఆ మొత్తం నే నిస్తాను, మీరు ఉద్యోగంలోంచి తప్పుకుంటే .."

"సార్ !" .

"నో ! ఏదో ఒకటి జరగాలి "

పి ఏ. కు అంతా అయోమయంగావుంది . తన వాటాక్రింద వచ్చిన పెద్ద మొత్తాన్ని తను కలపగలడా ? ఆ మొత్తం గతవారంలో జరిగిన తన కూతురు పెళ్ళి క్రింద ఖర్చు అయిపోయింది పైగా తనింటి మీద కూడా అప్పు చేసేశాడు ఇప్పుడు తనదంటూ ఏమీ

లేదు! ఎలా ఈ సమస్యను పరిష్కరించగలడు?

"సార్ " ఏదో చెప్పబోయాడు

"నో మోర్ నన్ను వేడెక్కించకండి .." అడ్డుపడ్డాడు జి యం

ఆగి, నెమ్మదిగా అన్నాడు ఎ ఏ "సార్! ఇకముందు ఇలా జరగనివ్వను .. ఈసారికి .."

"నో ..నో...నో ", మళ్ళీ జి యం అడ్డుపడ్డాడు "చూడండీ! గుట్టుగా మీరు ఉద్యోగంలోంచి తప్పుకోండి లేదంటే, బ్యాడ్ రిమార్క్సుతో మిమ్మల్ని నేనే ఉద్యోగంలోంచి తీసేస్తాను, అంతవరకు తెచ్చుకోకండి మీకు, నాకు సరిపడదిక. హుఁ, సంతకం నాది, అనవసరంగా వాటా మీది, నాకిలా నచ్చటంలేదు, గ్రహించండి "

మరోసారి పి. ఏ. ప్రయత్నించాడు. లాభంలేకపోయింది మరి చేసేది లేక, రాజీనామా రాసిచ్చాడు. దానిమీద జి యం. సంతకం పెట్టేశాడు ...


# మీ చిగుళ్లను దృఢంగా వుంచుకోండి మీ పళ్లకు దీర్ఘ ఆయుస్సునివ్వండి






## కేవలం ఫోర్‌హాన్స్‌లో మాత్రమే చిగుళ్లను దృఢపర్చగల ఒక ప్రత్యేకమైన అస్ట్రింజంట్ కలదు

**ఝల్లుమనిపించే అనుభూతి అది పనిచేస్తున్నట్టుగా తెలుపుతుంది.**

ఆరోగ్యవంతమైన పళ్లకు కూడా గట్టి చిగుళ్ల ఆధారం అవసరం. చిగుళ్లు బలహీనమై మెత్తబడి పోయాయంటే మీ పళ్లకున్న గట్టి ఆధారం సడలిపోతుంది. అందుకే, చిగుళ్ల జీవధాతువును సంకోచపరిచి, బిగుతు చేయడానికి సహాయపడే ఒక ప్రత్యేకమైన అస్ట్రింజంట్‌తోటి సూత్రీకరించబడింది, ఫోర్‌హాన్స్. ఫోర్‌హాన్స్‌తో మీ పళ్లను బ్రష్ చేసుకుంటున్నప్పుడు మీకు కలిగే ఝల్లుమనిపించే అనుభూతి ఆ అస్ట్రింజంట్ చర్య వల్ల కలిగిందే. అదే, మీ చిగుళ్లను గట్టిగా, బిగుతుగా చేస్తున్న చర్య. దీనితో మీ పళ్లు ఆరోగ్యంగా మరింతకాలం నిలుస్తాయి.

**కనుక మీ పళ్లకొక గట్టి ఆధారం కల్పించండి—ప్రత్యేకమైన అస్ట్రింజంట్ గల ఫోర్‌హాన్స్ టూత్‌పేస్ట్‌ను వాడండి.**


మీ చిగుళ్లు బలహీనమైపోతే ఆరోగ్యవంతమైన పళ్లు కూడా వదులై పోతాయి.





ఫోర్‌హాన్స్‌లోని ప్రత్యేకమైన అస్ట్రింజంట్ చిగుళ్ల జీవధాతువును బిగుతు చేస్తుంది





దీనితో మీ చిగుళ్లకు మరింత బలం, మీ పళ్లకు మరింత ఆయుష్షు






**ఫోర్‌హాన్స్‌ను విశ్వసించండి!** ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్‌పేస్టు.

306F 203 TEL

## వ రు డు  కా వ లె ను

చామనఛాయగా, సన్నగా అందంగా ఉండే 34 సంవత్సరముల వయసుగల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సర్వీస్‌లో లెక్చరర్‌గా పనిచేయుచున్న యువతికి, అందంగా ఉండే, బాగుగా చదువుకొని. మంచి ఉద్యోగములో ఉన్న వరుడు కావాలి వధువు ఎత్తు 5 అడుగులు $3\frac{1}{2}$ అంగుళాలు కౌండిన్యస గోత్ర, వెలినాడు బ్రాహ్మణులు, సంగీతంలో చాలా ప్రావీణ్యురాలు వరుడు బ్రాహ్మణులలో ఏ శాఖకు చెందినవాడైనను అభ్యంతరం లేదు. వధువుపేర చరాస్తి సుమారు ఒక లక్ష రూపాయలు విలువగలది పూర్తి వివరాలతో

బాక్సు నెం. W - 40

C/o ఆంధ్ర సచిత్ర వారపత్రిక, విజయవాడ-3 కు వ్రాయండి.



సరికొత్త యవ్వనమునకు సంప్రదించండి



భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్ డా॥ రాయ్ (GOVT.REGD) 30 సంవత్సరముల అనుభవముతో, వ్యక్తిగత గుప్తరోగములకు, అనుమానమైన, శాస్త్రీయమైన చికిత్స చేయుదురు జీవితములో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఆధునిక విద్యుత్ పరికరములతో ఉత్తమ చికిత్స చేయుదురు

Dr. RAI
(SEX SPECIALIST)

సమయం: ఉదయం: 8-00 గం॥ల నుండి 1-00 గం॥ వరకు
సాయంత్రం: 1-00 గం॥ల నుండి 8-30 గం॥ వరకు
* ఆదివారం సెలవు లేదు *

రాయ్ మెడికల్ హాల్
సెయింట్ మేరీస్ రోడ్ _ మనోహర్ టాకీస్ ఎదురుగా
సికింద్రాబాద్ PHONE: 76795



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!




ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు, ________
విలాసము: ________
________ PIN ________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్ —


## పా ర్ట్న ర్స్

"మీ ఛార్జిని హెచ్ సి గారికి అప్ప చెప్పండి నే నతనితో చెప్తాను. ఆ, ముందు వెళ్లి, ఆ మిగిలిన డబ్బు పట్టుకురండి, నేను మీ వాటాను కలిపి ఇస్తాను. వాళ్ళ కది ఇచ్చేయండి..."

పి ఏ. భారంగా కదిలాడు. అతని కళ్లల్లో సన్నని కన్నీటి పొరలు.

"చూడండీ! ఇంతవరకు మన మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం, మీరు వసూలు చేసిన డబ్బును సగం, సగం పంచుకునేవాళ్ళం. అలాగే ప్రతినెల సగం, సగం వేసుకొని ఏదో ఓ స్టేట్ లాటరీ టిక్కెట్టును కొనేవాళ్ళం, వచ్చిన బహుమతి సగం, సగం అనుకున్నాం. అయినా మనకు ఇంతవరకూ ఏ బహుమతి రాలేదనుకోండి ... మీతో కలిసి వుంటే సుఖంలేదు ... ఇదిగోండి ఈ నెల మనం కొన్న టిక్కెట్టు, 50 పైసలు ఇచ్చి తీసుకోండి నాకా 50 పైసలైనా మిగులుతుంది.."

*  *  *

చాలా రోజుల తర్వాత వచ్చిన తన మాజీ పి. ఏ. ను చూసి, 'ఎందుకొచ్చినట్టు' అనుకున్నాడు జి యం ఆశ్చర్యంతో.

"గుడ్‌మార్నింగ్ సార్!" పి. ఏ లో ఉత్సాహం పొంగుతోంది. "నేను ఓ ఏ సి. సినిమా థియేటర్ కట్టదలిచాను, 'మొదటి పునాదిరాయి' మీరు వెయ్యాలి దయచేసి ఒప్పుకోండి..."

కొన్ని క్షణాలవరకూ ఏమీ మాట్లాడలేక పోయాడు జి. యం. 'నువ్వు ... సినిమా థియేటర్ కట్టడమా?' అన్నట్టు చూశాడు, తన మాజీ పి. ఏ వేపు

"దయచేసి కాదనకండి ... అంతా మీ దయ ..."

"నా దయా! ?"

"అవునుసార్! ఆ రోజు నాకు మీరు వదిలేసిన ఆ లాటరీ టిక్కెట్టు విజయం సాధించింది, నాకు 10 లక్షలు తెచ్చిపెట్టింది..."

తన మాజీ పి. ఏ. చెప్పుకు పోతోంది వింటూన్న జి. యం. చెమటలు కక్కేస్తున్నాడు, ఏ సి. రూంలో వున్నప్పటికీ ...తన కళ్లల్లో వూరుతూన్న నీళ్లను బయట పడకుండా ఎంతో ప్రయత్నం చేస్తున్నాడు ...కానీ... !